

" మానవసేవయే మాధవసేవ అనే నినాదం మా లక్ష్యం.. లాభాపేక్షకు తావులేకుండా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా.. ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాలో ఓ మామూలు సాధారణ వ్యక్తికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలంటే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విజయవాడ వంటి ప్రాంతాలకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పరుగులు పెట్టాల్సిందే.. కానీ ఇక ఆ చింత అక్కర్లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే తలమానికంగా అత్యంత తక్కువ ఖర్చుతో అధునాతన ప్రపంచ స్థాయి పరికరాలతో జిల్లాలో మొట్టమొదటి 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసి మహానగరాల్లో అందించే హై అడ్వాన్స్డ్ వైద్య సేవలు సామాన్య, మధ్య తరగతి వాళ్లకు అందిస్తున్నామని.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన నేను పేదల కష్టాలు తెల్సినవాడిగా.. అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు సరైన సమయంలో అందుబాటులో అందించాలి అనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం గుమ్మంలో వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను స్థాపించడం జరిగిందని" వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మూద్ పాషా తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంత ప్రజానీకానికి మహానగరాలకు దీటుగా అందిస్తున్న వైద్య సేవల గురించి కెరటం ప్రతినిధితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు ఆయన మాటలోనే....

# కొత్తగూడెం గుమ్మంలో కార్పొరేట్ స్థాయి వైద్యం

# వి-కేర్

## మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

**వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మూద్ పాషా**

- సామాన్యుడికి సైతం ఉన్నత స్థాయి వైద్యం అందేలా అందుబాటులోకి...
- జిల్లాలో మొట్టమొదటి 50 పడకల ఆస్పత్రిలో సకల వైద్య సౌకర్యాలు..
- సూపర్ స్పెషాలిటీ సేవలు.. నిష్ణాతులైన వైద్య సిబ్బంది వి-కేర్‌కే సొంతం..
- 12 మంది లెజెండరీ వైద్య బృందంతో కొత్త ఒరవడికి శ్రీకారం..
- ప్రపంచ స్థాయి వైద్య పరికరాలతో విరాజిల్లుతున్న ఏకైక ఆస్పత్రిగా ఖ్యాతి
- సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ సంరక్షణ మా లక్ష్యం




శామ్, జూన్30(కెరటం ప్రతినిధి)

### అందరూ నిపుణులైన వైద్య బృందం వి-కేర్ సొంతం...

వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో నిత్యం 24 గంటల పాటు నిష్ణాతులైన వైద్య బృందం అందుబాటులో ఉండి రోగులను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఇప్పటికే వందల మందికి వివిధ రకాల హైరిస్క్ ఆపరేషన్లు సహా పూర్తిచేసి రోగులకు ఆరోగ్యం పంచారు. 12మంది ఎంతో అనుభవజ్ఞులైన... అపార ప్రతిభ కలిగిన వైద్యులు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో అత్యాధునిక ఎండోస్కోపిక్, కొలనోస్కోపిక్ సౌకర్యంతో పాటు ఎసిటిడి, అల్సర్, అజీర్ణత,

లివర్, పేగుపూత, వాంతులు, విరేచనాలలో రక్తం పడడం వంటి సమస్యల పరిష్కారానికి ఎంతో అపార అనుభవం కలిగిన డాక్టర్ రాహుల్ వైద్య సేవలు అందిస్తున్నారు. గుండెకు సంబంధించిన సమస్యలకు ప్రముఖ కార్డియలజిస్ట్ డాక్టర్ శశివర్ధన్, మెదడు, వెన్నుముఖకు సంబంధించి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ తన్మయి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. కిడ్నీ, మూత్రనాళ సంబంధిత వైద్య సదుపాయాలకు డాక్టర్ రాఘవేందర్ వైద్య సేవలు అందిస్తున్నారు. నవ జాత శిశువులకు, చిన్న పిల్లల అనా రోగ్య సమస్యలకు ప్రముఖ ఎంబిబిఎస్, డిఎన్‌బి డాక్టర్ జె.శ్రీకాంత్, ఎండి. పిడియాట్రిక్స్ డాక్టర్ సీహెచ్.రాజేష్, చర్మ వ్యాధి సమస్యలకు, లేజర్ ట్రిట్‌మెంట్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ప్రముఖ ఎంబిబిఎస్, ఎండి, డి.వి.ఎల్ డాక్టర్ వాణి, పంటికి, ముఖానికి సంబం ధించిన సమస్యలకు ప్రముఖ డెంటల్ అండ్ ఓరల్ సర్జన్ డాక్టర్ బి.వినోద్, షుగర్, బి.పి,థైరాయిడ్, ఫిట్స్, ఆయాసం, అన్ని రకాల జ్వరాలకు ప్రముఖ జనరల్ ఫిజిషియన్ ఎంబిబిఎస్, ఎండి డాక్టర్ విజయశ్రీ, అన్ని రకాల సర్జరీలకు ప్రముఖ జనరల్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శివతేజ, క్రిటికల్ కేర్ అండ్ ఎనస్తీషియా డాక్టర్ రాము సేవలు అందిస్తున్నారు. మెకాళ్లు, ఇతర ఎముకలకు సంబంధించిన అనారోగ్య సమస్యలకు ప్రముఖ ఎం.ఎస్ ఆర్థో సర్జన్, ఎఫ్ఐఏఎస్ డాక్టర్ కె.రాజేష్ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు.

**ప్రపంచ స్థాయి అత్యాధునిక వైద్య పరికరాలు వి-కేర్‌లోనే...**

మహానగరాలకు పరిమితమైన వైద్య సేవలను ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో వి–కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏర్పాటు చేసి అందిస్తున్నారు. ఈ ఆస్పత్రిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు చుట్టుప్రక్కల ఉన్న ఏ ప్రాంతాల్లో కూడా అందుబాటులో లేని వైద్య పరికరాలను అందుబాటులో ఉంచి అతి తక్కువ ఖర్చుకే నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించి రోగి కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరెక్కడా లేని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో లామినార్ ఆపరేషన్ థియోటర్‌ను ఏర్పాటు చేసి అత్యంత క్లిష్టతరమైన ఆపరేషన్లు నిర్వహిస్తోంది. మొట్ట మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవజాత శిశువు, చిన్న పిల్లలకు నియోనేటల్, పిడియట్రిక్స్ వెంటిలేటర్ కలిగిన ఏకైక హాస్పిటల్. అత్యాధునిక పరికరాలతో ఈసిజి, ఎక్స్–రే, ఆల్ట్రాసౌండ్, 2డి ఇకో స్కానింగ్‌లు 24గంటలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా రెండు డయాలసిస్ వార్డులు, లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీలు, ఆర్థోస్కోపి సర్జరీలకు అత్యున్నత స్థాయి వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి.







## మధ్య తరగతి కుటుంబంలో మెరిసిన కాంతిరేఖ...

వి–కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మూద్ పాషా ఒక మద్య తరగతి కుటుంబంలో సామాన్య కానిస్టేబుల్‌కి చిన్న కుమారుడుగా జన్మించి.. 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో చదివి చాలా కష్టాలు పడి ఎం.బి.బి.ఎస్ గాంధీలో సీట్ సంపాదించారు. పిజిని ఫేమస్ కిమ్స్ బెంగుళూరులో చేశారు. చిన్ననాటి నుంచే మద్య తరగతి కుటుంబాల కష్టాలు, వారికి అనారోగ్య సమస్యలు వస్తే పడే ఇబ్బందులను చూస్తూ పెరిగిన డాక్టర్ మహమ్మూద్ పాషా. అందుకే వారికి అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల కార్పోరేట్ వైద్య సేవలు సమయానికి అందుబాటులో అందించాలి అనే సంకల్పంతో వి–కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు అంకురార్పణ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం అంటే ఆదివాసి, గిరిజన వాసులు అధికంగా ఉండే ప్రాంతం. వారికి అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించి సేవ చేయాలన్న మంచి ఆలోచనతో ఈ ఆస్పత్రిని స్థాపించడం జరిగింది. ఇలా మెదిలిన ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఆరు సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారు.

## వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్య వృత్తిలో నిష్కల్మష సేవ చేస్తున్న వైద్యులందరికీ నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు. ఈ సృష్టిలో మనిషికి తిరిగి ప్రాణం పోసే శక్తి వైద్యునికే ఉంటుంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో మంది తమ కుటుంబ సభ్యులు, తోటి వారు ప్రాణాలు కోల్పోతున్నా మొక్కవోని ధైర్యంతో నిలబడి ప్రజల ప్రాణాలు రక్షించిన నిజమైన దేవుళ్లు వైద్యు లు. వారి సేవలు ఎంత పొగిడినా తక్కువే. ఒక్క వైద్యులే కాదు. వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ ధన్యజీవులే. వారందరికీ మరోసారి నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

**కాపు సీతాలక్ష్మి,**

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్**

